మొక్కల జీవితం

వివిధ రకాల మొక్కల భాగాలు(పుష్పించే మొక్కలు)

1. నేల లోపల పెరిగిన మొక్క భాగాన్ని ఏమంటారు?

జ. వేరు

2. నేలపై నిటారుగా పెరిగిన మొక్క భాగం ?

జ. కాండం

3. సన్నని కాండంతో ఉన్న చిన్న మొక్కలు ?

జ. గుల్మాలు

4. నరాల బలహీనత కల్గించే వ్యాధికి చికిత్సగా ఉండే ఔషదమొక్క?

జ. తులసి

5. నీలగిరి మొక్కల్లోని ఆకులను ఔషదంగా ఉపయోగించి ఏ చికిత్స చేస్తారు?

జ. నొప్పులు, వాపులు, జలుబు

6. రక్తపోటు, జీర్ణకోశ వ్యాధుల చికిత్సకు వెల్లుల్లిలో ఉపయోగించే భాగం?

జ. పాయగర్భం

7. అజీర్తి వ్యాధికి ఔషధంగా ఉపయోగించే మొక్క?

జ. పుదీన ఆకులు

8. నీటిని, నీటిలో కరిగిన లవణాలని మొక్క ఏ భాగం నుంచి గ్రహిస్తుంది?

జ. వేర్లు

9. గుబురు వేరు వ్యవస్థ కలిగిన మొక్కలు ?

జ. జొన్న, గడ్డి, వరి, మొక్కజొన్న

10. చిక్కుడు, ఆవ, మిరప మొక్కలకు ఉండే వేరు వ్యవస్థ?

జ. ప్రధాన వేరు వ్యవస్థ

11.ఆహార పదార్థాలను నిల్వచేసే వేర్లను ఏమంటారు?

జ. దుంపవేర్లు

12. క్యారెట్ మొక్కలో పువ్వులు, విత్తనాలు ఏర్పడే సమయం ?

జ. 2 సంవత్సరాలు

13. క్యారెట్ పంటను మనం ఆహారంగా ఎన్ని సంవత్సరాలకు ఉపయోగిస్తాం?

జ. మొదటి సంవత్సరంలోనే

14. ప్రపంచంలో మొత్తం ఎన్ని రకాల పువ్వులు పూస్తాయి?(దాదాపుగా)

జ. 1,50,000 రకాలు

15. జపనీయులు పూలు అమర్చే విధానాన్నేమంటారు?

జ. ఇకేబానా

16. ప్రపంచంలో అతిపెద్ద పువ్వు?

జ. రఫ్లీసియా

17. రఫ్లీసియా అనే పువ్వు వెదజల్లే వాసన?

జ. కుళ్ళిన కోడిగుడ్డు వెదజల్లే వాసన

18. పువ్వులను నిల్వ చేసేందుకు ఉపయోగించే పదార్థాలు?

జ. నీరు, నిమ్మరసం, చక్కెర, బ్లీచింగ్ పౌడర్ (లేదా) నిమ్మరసం కలిగిన శీతలపానీయం

19. మొలకెత్తే విత్తనంలో చిన్న మొక్క పెరగడానికి అవసరమైన ఆహారం ఎక్కడనుంచి లబిస్తుంది?

జ. బీజదళాలనుంచి

20. ఏ ఆకుల ద్వారా కొత్త మొక్కలు ఏర్పడతాయి?

జ. రణపాల ఆకు(బ్రయోఫిల్లమ్)

21. వేర్ల ద్వారా శాఖీయోత్పత్తి జరిపే మొక్క?

జ. కరివేపాకు

22. గులాబి శాఖీయోత్పత్తి వేటి ద్వారా జరుగుతుంది?

జ. కాండం, శాఖల ద్వారా

23. మొక్క కాండం నుంచి పత్రం వచ్చే భాగాన్ని ఏమంటారు?

జ. కణుపు

24. ఓ మొక్కలో రెండు కణుపుల మధ్య భాగాన్ని ఏమంటారు?

జ. కణుపు నడిమి

25. ఆకుల్లో తయారైన ఆహారపదార్థాన్ని వేర్లకు, ఇతర భాగాలకు అందించే మొక్క భాగం?

జ. కాండం

26. మొక్క లేతగా ఉన్నప్పుడు కిరణజన్య సంయోగ క్రియ జరిపే మొక్క భాగం?

జ. కాండం

27. ఏ మొక్కల్లో కాండం ఆహారాన్ని నిల్వ ఉంచుతుంది?

జ. చెరకు, అల్లం, బంగాళాదుంప, నీరుల్లి, పసుపు

28. ఎడారి మొక్కల్లో కిరణజన్య సంయోగ క్రియ ఏ భాగం జరుపుతుంది?

జ. కాండం

29. మొక్కలో కణుపువద్ద కాండానికి అతుక్కొని ఉండే పత్ర దిగువ భాగాన్ని ఏమంటారు?

జ. పత్రపీఠం

30. పత్ర దళాన్ని పత్రపీఠంతో కలిపే కాండ వంటి నిర్మాణాన్ని ఏమంటారు?

జ. పత్రవృంతం

31. పత్రదళంలో వ్యాపించి ఉన్న ఈనెల ద్వారా కలిగే ప్రయోజనం ?

జ. పత్రానికి పటుత్వాన్ని కలుగజేస్తాయి

32. మొక్కల్లో భాష్పోత్సేకం జరిగే భాగం?

జ. పత్రం

33. ఏ మొక్కలో పత్రాలు నులితీగలుగా మారి ఎగబాకుతాయి?

జ. బఠాని మొక్క

34. మొక్కలో పుష్పం ఉండే భాగం ?

జ. మొక్కల కాండంపై గ్రీవం లేదా శిఖరం వద్ద

35. పుష్పాసనంపై పుష్పభాగాలు ఎన్ని వలయాల్లో అమరిఉంటాయి?

జ. 4 వలయాలు

36. పుష్పం మొగ్గదశలో ఉన్నప్పుడు లోపలి వలయ భాగాలను రక్షించేది?

జ. రక్షకపత్రావళి

37. కీటకాలను ఆకర్షించి పరాగసంపర్కానికి తోడ్పడే పుష్పభాగం?

జ. ఆకర్షణ పత్రావళి

38. పుష్పంలోని పురుషప్రత్యుత్పత్తి అవయవాలు?

జ. కేసరాలు

39. పుష్పంలో ఉబ్బిఉన్న పుష్పవృంతాన్ని ఏమంటారు?

జ. పుష్పాసనం

40. ఉమ్మెత్త పువ్వులో కేసరాల సంఖ్య?

జ. 5

41. పరాగకోశాలు పరిపక్వం చెందినప్పుడు వెలువడే పురుషబీజకణాలు?

జ. పరాగరేణువులు(పుప్పొడి)

42. పుష్పంలోని స్త్రీ ప్రత్యుత్పత్తి అవయం?

జ. అండకోశం

43. పుష్పంలో అండాలు అభివృద్ధి చెందే భాగం?

జ. అండాశయం

44. ఫలదీకరణంలోను, విత్తనాలు ఏర్పడటంలోను సహాయపడేవి?

జ. పరాగరేణువులు

45. అండాశయం నుంచి బయలుదేరే పొడవైన నాళం చివరిభాగాన్ని ఏమంటారు?

జ. కీలాగ్రం

46. మర్రిచెట్టు శాఖలు విరిగిపోకుండా ఆధారాన్నిచ్చే వేర్లు?

జ. ఊడలు

47. ఎక్కువ గాఢతగల ప్రదేశంనుంచి తక్కువ గాఢతగల ప్రదేశానికి, గాఢత రెండు ప్రదేశాల్లోనూ సమానమయ్యే వరకు అయాన్లు విస్తరించే ప్రక్రియ?

జ. విసరణ

48. విసరణ ప్రక్రియ ఓ?

జ. భౌతిక చర్య

49. వేర్లమీద సన్నని కేశాల వంటి నిర్మాణాలను ఏమంటారు?

జ. మూల కేశాలు

50. మూల కేశంలోని కణాల్లోని కణరసాన్ని మృత్తికలోని నీటిని వేరు చేసేది?

జ. ప్లాస్మాత్వచం

51. మూలకేశం పీల్చుకున్న నీరు, లవణాలు దాని పక్క కణాలకు ఎలా ప్రసరిస్తుంది?

జ. ద్రవాభిస్రృతి

52. వేరునుంచి నీరు నేలపై ఉండే మొక్క ఇతర భాగాలకు ప్రసరించే ప్రక్రియ?

జ. ద్రవోద్గమం

53. వేరునుంచి ఇతర భాగాలకు నీరు వేటి ద్వారా సరఫరా అవుతుంది?

జ. దారుకణాల ద్వారా

54. మూలకేశాలు నీటిని పీల్చుకునేప్పుడు వెలవరించే పీడనం?

జ. వేరు పీడనం

55. పెద్దవృక్షాల్లో నీరుపైకి పోవడానికి తోడ్పడేది?

జ. వేరు పీడనం, భాష్పోత్సేకం

56. గుల్మాలకి నీటిని సరఫరాచేయడానికి తోడ్పడేది?

జ. వేరు పీడనం

57. నేల నుంచి గ్రహించిన నీటిలో ఎంత శాతం నీటిని మొక్క వినియోగించుకుంటుంది?

జ. 2 శాతం

58. మొక్కల దగ్గర ఉష్ణోగ్రత వాతావరణంలోని ఉష్ణోగ్రత కంటే తక్కువగా ఉంటుంది. ఎందువల్ల?

జ. భాష్పోత్సేకం వల్ల

59. పత్ర పీఠానికి ఇరువైపులా పెరిగే ఆకుపచ్చని సన్నటి పోచల వంటి నిర్మాణాలు?

జ. పత్రపుచ్ఛాలు

60. పత్రంలో ఈనెలు అమరిఉండే విధానాన్ని ఏమంటారు?

జ. ఈనెల వ్యాపనం

61. మొక్కల్లో పత్రాల్లో అవసరమైన ఆహారాన్ని, నీటిని నిల్వచేసి ఉంచే మొక్క?

జ. కలబంద

62. పత్రాలు బోను పత్రాలుగా ఉండి కీటకాలను బక్షించే మొక్కలు?

జ. నెఫంథిస్, డ్రాసిరా, యుట్రిక్యులేరియా

63. తమలపాకు మొక్కల్లో ఉండే వేర్లు?

జ. ఎగబాకే వేర్లు

64. మొక్కజొన్న మొక్కల్లో యాంత్రికంగా ఆధారాన్నిచ్చే వేర్లు?

జ. ఊత వేర్లు